RNI:TS-28-0030298

# తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 228 ఆదివారం, ఆగస్టు 30, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## 22ఏ భూముల సమస్యలపై పోరుబాట

### సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 22ఏ భూముల వ్యవహారంపై దీక్ష



హైదరాబాద్,తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరాటాలకు సన్నద్ధమవుతోంది. క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. మరోవైపు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ లోని అసెంబ్లీ వరకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ 'రైతు యాత్ర' చేపడుతున్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఈ సమావేశంలో 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.పాయల్ శంకర్ 'రైతు యాత్ర'మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

## హిమాలయాల్లో 'మంచు' ముప్పు



నేపాల్:నేపాల్‌లో ఇటీవల సంభవించిన హిమానీనద విపత్తు భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. హిమాలయ పర్వతాల్లోని మంచు సరస్సులు బద్దలైతే ఎంతటి విధ్వంసం సంభవిస్తుందో నేపాల్ ఘటన స్పష్టం చేస్తోంది. అదే సమయంలో భారత్?లో కూడా వందల సంఖ్యలో ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో వాటిపై నిరంతర నిఘా, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వే ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలో దాదాపు 7,500 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వీటిలో సుమారు 10 శాతం కంటే దాదాపు 750 సరస్సులు సిక్కింలోనే ఉన్నట్లు అంచనా. వీటిలో 25 సరస్సులను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, మంచు కరుగుదల, వర్షపా తంలో మార్పులు వంటి పరిణామాలు సరస్సులపై ప్రభావం చూపుతున్నాయి.

## తలక్రిందులుగా తపస్సు చేసినా..
## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



సూర్యాపేట, ఆగస్టు 29: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. (శనివారం) మీడియా తో మాట్లాడు తూ. జిల్లాలోని నూతనకల్, మద్ది రాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తు న్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ము కొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగు లేట శ్రీనివాస్‌రెడ్డితీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఓ మాజీ మంత్రి కోడలిని
## మతం మారమన్నారు

### దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని గత పాలనపై ఫైర్



అమరావతి :గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓ మాజీ మంత్రి ఇంట్లోనే మత మార్పిడికి ఒత్తిడి జరిగిందని, ఆయన కోడలే ఈ విషయాన్ని బయటపెట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరకు పర్యటనలో 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఒక మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి, తనను ఇంట్లో మతం మారమని ఒత్తిడి చేస్తే తాను గట్టిగా నిరాకరించానని చెప్పింది. బయట హిందువులుగా చలామణి అవుతూ ఇంట్లో ఇలాంటి పనులు చేశారు. ఇది చాలా తప్పు. విశ్వాసం అనేది వ్యక్తిగతం, కానీ దాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడం దుర్మార్గం" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గత పాలనలో జరిగిన కొన్ని ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరిగాయని, ఆ పార్టీలో ఉండాలంటే మతమే ఒక కనీస అర్హతగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని చంద్రబాబు ఆరోపించారు. బలవంతపు మత మార్పిడులు మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఇటువంటి చర్యల వల్లే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ఇటీవల మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కోడలు మేఘన మీడియా ముందుకు వచ్చి సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల
## గడువు పొడిగించండి

- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- ఎస్‌ఐఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన సీఎం
- ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపణ



హైదరాబాద్: సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్?ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలన్న సీఎం, సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రేవంత్ రెడ్డి లేఖ రాశారు.4 వారాల గడువు ఇవ్వాలి : ఎస్‌ఐఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన రేవంత్ రెడ్డి, ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపించారు. ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటరు జాబితా చదివించాలని, కనీసం రెండు సార్లు గ్రామ, వార్డు సభల్లో ఓటరు జాబితా చదివించాలని, నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలని సూచించారు.వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమిం చాలని కోరారు. ప్రక్రియను వికేంద్రీక రించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.అదనపు ఈఆర్‌వోలను నియమించాలి : పట్టణాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. మండల స్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని లేఖలో పేర్కొన్నారు.

## జీవో 97ను రద్దు చేయాలి



హైదరాబాద్, జీవో 97 రద్దు చేయాలని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మాజీ విద్యాశాఖ మంత్రిగా జీవో 97ను రద్దు చేయాలి. పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను ఇంజినీ రింగ్ ఎడ్యుకేషన్‌తో కలిపే ఉంచాలని డిమాండ్ చేస్తున్నానన్నారు.పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ కిందకు తీసుకు రావొద్దు.. తద్వారా విద్యార్థులకు లేని అపోహ లు ఏర్పడుతున్నాయి. మేం ఇంజినీరింగ్ చదువుకున్నాం.. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు పోతమా..? అనే లేని అపోహ వాళ్ల మనసులోకి వచ్చింది. స్కిల్ యూనివర్సిటీకి దీన్ని అనుసంధానం చేసి పాలిటెక్నిక్ విద్యతోపాటు కొన్ని స్కిల్స్ నేర్పిస్తే వాళ్లకు వెంటనే ఉద్యోగాలొస్తయని ఆలోచన ప్రభుత్వం చేసి.. కానీ విద్యార్థుల ంతా కూడా మేం లేబర్ డిపార్ట్‌మెంట్‌లోకి వెళ్లం,) పాలిటెక్నిక్ అయిపోతే ఇంజినీరింగ్ పోవాల్సినోళ్లం.. వైట్ కాలర్ జాబ్ చేయాల్సినవాళ్లమే తప్ప మేం కిందికి పోమనే ఆలోచనలో ఉన్నరు.. వాళ్లు కూడా కరెక్టే.. కాబట్టి నేను ప్రభుత్వాన్నికోరు తున్నానన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు ఒక కమిటీ కూడా వేశారు. ఆ కమిటీ వీటన్నింటిని కూడా అధ్యయనం చేస్తున్నది.. నేను ఆ కమిటీకి సూచించేది ఒకటే. పాలిటెక్నిక్ విద్యార్థులను టెక్నికల్ ఎడ్యుకేషన్‌లోనే కొనసాగించాలి

## 'ఉగ్రవాద రహిత ప్రాంతం దిశగా
## భారత్ లక్ష్యం'

హైదరాబాద్: ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశగా తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎస్?సీఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన శనివారం ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్ పర్యటనకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో ఆయన పర్యటిం చనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియో యెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో మోదీ అధికారిక పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివి టీ, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై మిర్జియోయెవ్‌తో మోదీ చర్చలు జరపనున్నారు. ఈ మేరకు మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు.భారత విస్తృత పొరుగు దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం, మధ్య ఆసియా ప్రాంతంలో సహకారాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనకు



బయల్దేరారు. తొలుత ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్ పర్యటనలో భాగంగా ఆయన లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శి ంచనున్నారని తెలిపారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శిస్తారని వెల్లడించారు. భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు ఈ నిలుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

## ఖర్గే సభా వేదికను
## శుద్ధి చేయడం నేరమే



న్యూ ఢిల్లీ :కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన వేదికను శుద్ధీకరణ చేసిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఉత్తరాఖండ్?లోని హల్ద్వానీలో జరిగిన ఆ ఘటన నేరమని అన్నారు. ఆ వ్యవహారంపై వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రెస్?మీట్?లో పలు వ్యాఖ్యలు చేశారహల్ద్వానీ రామ్?లీలా మైదానంలో ఆగస్టు 8వ తేదీన ఖర్గే కాంగ్రెస్ సభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం ఆగస్టు 10వ తేదీన కొందరు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఆ ఘటనను ప్రస్తావించిన రాహుల్, శుద్ధీకరణ పేరుతో దళితులను అంటరానివారిగా చూపుతున్నారని విమర్శించారు. శుద్ధీకరణ అనేది అంటరానితనానికి మరో పేరు అంటూ అభిప్రాయపడ్డారు. 'దళితులు తాకకూడని వారు, అపవిత్రులు అన్న భావనను ఇది వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. అలాంటి చర్యలు నేరం' అని రాహుల్ అన్నారు.

ఆదివారం, ఆగస్టు 30, 2026

తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు



# సీసీ కెమెరాలు ప్రశాంత సమాజానికి మూలస్తంభాలు

**- నేర రహిత వికారాబాద్ దిశగా మరొక ముందడుగు**

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు 2 లక్షల ఆర్థిక సాయం అందించిన**

**- మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి,**



**?వికారాబాద్,ఆగస్టు 30 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా వికారాబాద్ మున్సిపాలిటీ మరో కీలక అడుగు వేసింది. పట్టణ ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంలో భాగంగా నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాల రిపేర్, రెగ్యులర్ నిర్వహణ నిమిత్తం వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ అర్థ సుధాకర్ రెడ్డి తన వంతు బాధ్యతగా రూ. 2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు సంబంధిత నిధుల చెక్కును శనివారం అధికారులకు ఆమోదపూర్వకంగా కైవసం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... "ఆధునిక కాలంలో నేరాల నివారణలోనూ, అపరాధులను త్వరితగతిన పట్టుకోవడంలోనూ సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీధులు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల నిఘా ఉంటే నేరస్థుల్లో భయం పెరిగి, అవాంఛనీయ సంఘటనలు చాలావరకు తగ్గుతాయి. పట్టణ ప్రజల, ముఖ్యంగా మహిళలు మరియు వ్యాపారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, పనిచేయని కెమెరాలను పునరుద్ధరించడానికి ఈ సాయం అందించాను" అని తెలిపారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న ప్రధాన రోడ్లు, కాలనీలలో మరిన్ని నూతన సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు, పాత వాటి నిర్వహణకు పెద్ద ఎత్తున నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్‌ను పూర్తిస్థాయిలో సురక్షిత ప్రాంతంగా మార్చేందుకు పట్టణంలోని వ్యాపారవేత్తలు, దాతలు, యువజన సంఘాలు మరియు కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ?సమాజంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే భద్రమైన వాతావరణం సాధ్యమవుతుందని, అందరం కలిసికట్టుగా కృషి చేసి 'నేర రహిత వికారాబాద్' స్వప్నాన్ని సాకారం చేసుకుందామని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పురపాలక అధికారులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని వైస్ చైర్మన్ చేసిన సేవను అభినందించారు.

# ఫీజు బకాయిలపై శంషాబాద్‌లో బీజేపీ నిరసన దీక్ష..



**?షాద్ నగర్,ఆగస్టు 30 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కేంద్రంలో "ఫీజు బకాయి బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన దీక్షలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు సంబంధించిన 15,000 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే చెల్లించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ కొందుర్గ్ మండల అధ్యక్షుడు లక్ష్మికాంత్ రెడ్డి, పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్, మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డిలతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక సమస్యపై తక్షణ స్పందన

**- ఎమ్మెల్యే నిధులతో బోరు వేయించిన గ్రామస్థులు**



**దోమ, ఆగస్టు 30 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** దోమ మండలం దాదాపూర్ గ్రామంలోని హరిజన్ స్మశానవాటికలో నీటి ఎద్దడిని నివారించడానికి ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో బోరు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, "స్మశానవాటికలో నీటి సమస్య తీవ్రంగా ఉందనే విషయాన్ని గమనించి,ఎమ్మెల్యే వెంటనే స్పందించి బోరు వేయించడం అభినందనీయం. గ్రామాభివృద్ధికి, ప్రజల మౌలిక వసతుల కల్పనకు వారు నిరంతరం కృషి చేస్తున్నారు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకులు గురు గౌడ్, పోలేపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు ఇలియాస్, నారాయణ గౌడ్, నాయకులు దస్తయ్య, సురేష్, ప్రతాప్, కేశవులుతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నత్తనడకన వికారాబాద్ పరిగి రోడ్డు విస్తరణ పనులు

- కల్వర్టుల వద్ద తవ్విన గుంతలతో నిత్యం ప్రమాదాలు..
- ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు
- 'ప్రతి పల్లెకు రోడ్డంటున్న ఎమ్మెల్యేకు ఈ రోడ్డు దుస్థితి కనిపించడం లేదా..
- పాలకులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ప్రజల ప్రాణాలు బలి కావాలా..



నత్తనడకన రోడ్డు పనులు తరచూ ఏదో ఒకచోట ప్రమాదాల గురవుతున్న వాహనాదారులు పనులు ప్రారంభించి ఏడాది కావస్తున్న 30 శాతం కూడా పూర్తికాని పనులు, రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే అంటున్న వాహనదారులు ప్రజలు, వికారాబాద్ -- పరిగి ప్రధాన రహదారి నిర్మాణ పనుల్లో తీవ్ర ఆలస్యం వహిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రోడ్డు కాంట్రాక్టర్, రహదారికి ఇరువైపులా అరకొరగా తవ్వి వదిలేసిన కల్వర్టుల పునాదులు, నిర్మాణ పనులను వెంటనే పునరుద్ధరించి, నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలి. ఏడాది కావస్తున్నా పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు, స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండటంపై ప్రజాసంఘాలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కలసి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారని మండిపడుతున్నారు.

**- పునాదులు తవ్వారు... నిర్మాణం మరిచారు**

రహదారి నిర్మాణంలో భాగంగా కల్వర్టులు (వంతెనలు) నిర్మించేందుకు రోడ్డుకు ఇరువైపులా భారీ గుంతలు (పునాదులు) తవ్వి నెలలు గడుస్తున్నా, పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. తవ్విన గుంతలను అలాగే అరకొరగా వదిలేయడంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారిపై ఎక్కడా కనీస హెచ్చరిక బోర్డులు గానీ, రేడియం సూచికలు గానీ ఏర్పాటు చేయకపోవడంతో చీకట్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు, ఆటోలు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రజలు భయంతో వణికిపోతున్నారు.



**- దుమ్ము ?ధూళితో... ఆరోగ్యం క్షీణించిపోతోంది**

అరకొరగా జరిపిన పనుల వల్ల రోడ్డంతా కంకర తేలి, విపరీతమైన దుమ్ము ధూళితో నిండిపోయింది. ఆ దారిలో వెళ్లే ప్రయాణికులు, రహదారి పక్కన ఉండే గ్రామాల ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడుతున్నారు. వాహనాలు వెళ్లేటప్పుడు లేచే దుమ్ము వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రతి పల్లెకు రోడ్డు ... అని సొంతంగా ప్రచారం చేసుకునే పరిగి ఎమ్మెల్యేకు ఈ రహదారి నరకప్రాయంగా మారడం కనిపించడం లేదా అని స్థానికులు తీవ్రస్థాయిలో నిలదీస్తున్నారు. వికారాబాద్ – పరిగి ప్రధాన రహదారిని ఎందుకు విస్మరిస్తున్నారని సూటిగా ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాల్సిన నాయకులు, అధికారులు మౌనం వహించడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని నిలదీస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి, పాలకుల అలసత్వానికి తోడు లాలూచీ రాజకీయాలే ఈ ఆలస్యానికి కారణమని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.



**- పనులు త్వరగా పూర్తి చేయకుంటే.. ?అందోళన తప్పదు..**

ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన కల్వర్టుల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై తగిన రక్షణ చర్యలు చేపట్టాలని పరిగి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యాన్ని వీడి పనులు త్వరగా పూర్తి చేయకపోతే రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల ప్రజలను, వాహనదారులను ఏకం చేసి వికారాబాద్-పరిగి రహదారిపై పెద్ద ఎత్తున 'రాస్తారోకో' చేపడతామని, పనులను అడ్డుకుని ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# పరిగిలో కృష్ణాష్టమి, గణేష్ ఉత్సవాలపై సమావేశం.

**- సెప్టెంబర్ 4న శ్రీకృష్ణాష్టమి శోభాయాత్ర..**

**- సెప్టెంబర్ 14న చవితి, 25న వినాయక నిమజ్జనం**

**- శాంతియుత వాతావరణంలో వేడుకల నిర్వహణకు పిలుపు**

**- మండపాల ఏర్పాటుకు అనుమతి, వివరాలు తప్పనిసరి**






**పరిగి, ఆగస్టు 30 ( తెలంగాణ డైలి న్యూస్ ):** పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే శ్రీకృష్ణాష్టమి, వినాయక చవితి పండుగలను శాంతియుత వాతావరణంలో, ప్రజలందరూ ఐకమత్యంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించారు.?ఈ సమావేశంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దోమ రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ.. "గత సంవత్సరం తరహాలోనే ఈసారి కూడా ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సెప్టెంబర్ 4న శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, శోభాయాత్రను వైభవంగా నిర్వహించాలని నిర్ణయించాం. అలాగే సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగను ప్రారంభించి, సెప్టెంబర్ 25న అనంత చతుర్దశి పర్వదినాన వినాయక నిమజ్జన మహోత్సవాన్ని జర పనున్నాం" అని తెలిపారు. ?కోశాధికారి మీడిగడ్డ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. పరిగి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలను కేవలం 5వ రోజున 11వ రోజైన అనంత చతుర్దశి నాడు మాత్రమే నిర్వహించాలి. వినాయక మండపాల నిర్వాహకులు ప్రతిరోజూ పూజా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు, రాత్రి వేళల్లో మండపాల వద్ద కనీసం ఇద్దరు స్వచ్ఛంద కార్యకర్తలు (వాలంటీర్లు) ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్సవాల నిర్వహణలో భద్రతకు, నియమ నిబంధనలకు పెద్దపీట వేయాలి" అని కోరారు. ప్రతి వినాయక మండప నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే స్థలం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ మరియు ప్రాంతం గురించిన పూర్తి వివరాలను ముందస్తుగా ఉత్సవ కమిటీకి, పోలీస్ రెవిన్యూ అధికారులకు విధిగా అందజేయాలని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఉత్సవాల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

**- అధికారులు సహకరించాలి..**

పండుగల సమర్థవంతమైన నిర్వహణకు మున్సిపాలిటీ, పోలీస్, రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి, అవసరమైన సౌకర్యాలు కల్పించి సహకరించాలని కమిటీ ప్రతినిధులు కోరారు. ?ఈ సమావేశంలో స్థానిక పోలీస్ అధికారులు, రెవిన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కుడుముల వెంకటేష్, సయ్యద్ పల్లి బాబయ్య, ఆనంద్ గౌడ్, మధుసూదన్, దోమ శ్రీశైలం, జ్యోతిర్లింగం, దుర్గ ప్రసాద్, డి. వెంకటేష్, ఎం. శ్రీనివాస్, ఏ. వెంకటేష్, ఆర్. మధుమోహన్, ఏ. ఆంజనేయులు, అనెం కిషోర్, నివాస్ చారి, బిచ్చన్న, నిఖిల్, బి. రవికుమార్, కే. వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, పెంటయ్య, నరేష్, వీరేందర్, ప్రవీణ్, బి. శివరావు, ఏ. రవి, సంతోష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా..కానరాని డ్రగ్ ఇన్‌స్పెక్టర్..

- అనుమతులు ఒకరివి.. దందా మరొకరిది..
- మైనర్ పిల్లలతో మందులు విక్రయాలు
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పై..మామూళ్ల ఆరోపణలు..



**పరిగి, ఆగస్టు 30 ( తెలంగాణ దైలి న్యూస్ ):**
లైసెన్స్ ఒకరిది... వ్యాపారం మరొకరిది. అనుభవజ్ఞులైన ఫార్మాసిస్టుల పేరిట అనుమతులు పొంది, నిబంధనలకు విరుద్ధంగా ఇతరులతో మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. అనేక దుకాణాల్లో అసలు అర్హత ఉన్న ఫార్మాసిస్ట్‌లే ఉండటం లేదు. మందుల పేర్లు, డోసేజ్ తెలియకుండానే అడ్డగోలుగా మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో మెడికల్ మాఫియా పగటిపూటే పడగవిప్పింది. ప్రభుత్వం నిర్దేశించిన ఔషధ నియంత్రణ చట్టాలను, ఫార్మసీ నిబంధనలను బొందపెడుతూ కొందరు వ్యాపారులు యథేచ్ఛగా అక్రమ దందాలకు తెరతీశారు. సామాన్య, నిరుపేద ప్రజల అమాయకత్వాన్ని, ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారు. నిబంధనల ప్రకారం నడవాల్సిన మెడికల్ దుకాణాలు, నేడు అక్రమాలకు, అనాలోచిత విక్రయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారినప్పటికీ సంబంధిత అధికారులు కనీసం కన్ను ఎత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున గూడుపుఠాణి సాగుతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**- లైసెన్స్ ఒకరిది... వ్యాపారం మరొకరిది.**
డ్రగ్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం అర్హత కలిగిన ఫార్మాసిస్ట్ సమక్షంలో మాత్రమే మందుల విక్రయాలు జరగాలి. కానీ పరిగిలోని మెడికల్ షాపుల్లో ఈ ప్రాథమిక నిబంధన పూర్తిగా గాలికి ఎగిరిపోయింది.బోగస్ ఫార్మాసిస్ట్ విధానం: ఉన్నత చదువులు పూర్తి చేసిన ఫార్మాసిస్టుల సర్టిఫికేట్లను నెలకు కొంత మొత్తానికి అద్దెకు తీసుకుని, డ్రగ్ లైసెన్సులు పొందుతున్నారు. వైద్య పరిజ్ఞానం లేని సిబ్బంది: షాపుల్లో అసలైన ఫార్మాసిస్టులు కనుచూపు మేరలో కూడా కనిపించరు. కనీసం పదో తరగతి కూడా దాటని, మందుల పేర్లు, డోసేజ్, సైడ్ ఎఫెక్ట్స్ తెలియని వ్యక్తులను కౌంటర్లలో కూర్చోబెట్టి విక్రయాలు సాగిస్తున్నారు.

- ప్రాణాల మీదకు తెచ్చే నిర్లక్ష్యం..

డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్‌లో ఉన్న మందులకు బదులుగా, వేరే కంపెనీ మందులను లేదా తప్పుడు మోతాదులను ఇవ్వడం వల్ల అనేక మంది రోగులు తీవ్రమైన దుష్ప్రభావాలకు గురవుతున్నారు. చట్టాన్ని గేలిచేస్తూ... మైనర్ బాలుడి చేతిలో మందుల విక్రయాలు.. పరిగి పట్టణంలోని ఒక ప్రముఖ మెడికల్ షాపులో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. అక్కడ ఏకంగా ఒక మైనర్ బాలుడు కౌంటర్ వెనుక నిలబడి రోగులకు మందులు విక్రయిస్తుండటం ఇక్కడి మెడికల్ మాఫియా ఏ స్థాయికి దిగజారిందో తెలియజేస్తోంది. ప్రాణాంతకమైన యాంటీబయోటిక్స్, గుండె సంబంధిత ఔషధాలు, సూది మందులు, ప్రతిబంధక మందులను సైతం ఆ చిన్నారి ఎలాంటి భయం లేకుండా ఇస్తున్నాడంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.?చట్టరీత్యా ఇది తీవ్రమైన నేరమే కాకుండా, పసిపిల్లల భవిష్యత్తుతో అమాయక రోగుల ప్రాణాలతో యథేచ్ఛగా ఆడుకోవడమే.

**- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పై..?మామూళ్ల ఆరోపణలు**
వికారాబాద్ జిల్లా పరిధిలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనే అధికారి ఒకరు ఉన్నారా లేదా అన్న తీవ్రమైన సందేహం పరిగి నియోజకవర్గ ప్రజల్లో వ్యక్తమవుతోంది.మరుగైన తనిఖీలు: నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపును క్రమం తప్పకుండా తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్లు, ఫార్మాసిస్ట్ సమక్షం, మందుల నాణ్యతను పరిశీలించాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్షేత్రస్థాయికి వచ్చి నెలలు గడుస్తున్నా ఆచూకీ లేకుండా పోయారు.అధికారుల ఈ స్థాయి నిర్లక్ష్యం వెనుక భారీగా మామూళ్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలానెలా మామూళ్లు అందుతుండటంతోనే అధికారులు కనీసం షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

**- నిమ్మకు నీరెత్తినట్టు అధికారుల తీరు..**
స్థానిక ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా అధికారులు స్పందించకపోవడం మెడికల్ మాఫియాకు మరింత ప్రోత్సాహాన్నిస్తోంది.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మత్తు మందుల విక్రయాలు, ఫార్మాసిస్టులు లేని లోటును ఆసరాగా చేసుకుని కొన్ని దుకాణాలు ఏకంగా నిషేధిత మందులను, నాణ్యతా ప్రమాణాలు లేని మందులను విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే నిద్రమాత్రలు, మత్తు ఇచ్చే షెడ్యూల్డ్ డ్రగ్స్‌ను అడ్డగోలుగా విక్రయిస్తూ నవ సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లాభార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ దందాపై జిల్లా ఉన్నతాధికారులు, వైద్యారోగ్య శాఖ తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని పరిగి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# టీఎంయూఎస్ నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్



**చిట్యాల ఆగస్టు 29**
తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం (టి ఎం యు ఎస్) నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ ని నియమించినట్లు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు.ఈ సందర్భంగా కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, యువత పోషించిన పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ విద్యార్థి, యువజన ఉద్యమంలో ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ చురుకైన పాత్ర పోషించారని, ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం టీఎంయూఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు అందేలా సంఘం తరఫున నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు.నకిరేకల్ నియోజకవర్గంలో ఉద్యమకారులను సంఘటితం చేసి, వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ పనిచేయాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆకాంక్షించారు.

# నూతన ఎస్సై ని సన్మానించిన : ఇంజ మహేష్ మాదిగ




**రాజాపేట ఆగస్టు 29**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బదిలీపై వచ్చిన నూతన ఎస్సై ఎండి తక్యుద్దీన్ గారిని.. ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు.. ఇంజ మహేష్ మాదిగ శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తిపై పీడీ యాక్ట్

- వరుస కేసుల నేపథ్యంలో

**భవానీనగర్ పోలీసుల కఠిన చర్యలు**





**హైదరాబాద్ ఆగస్టు 29**
ప్రభుత్వం పేదలకు సబ్సిడీపై అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తిపై పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు భవానీనగర్ పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మద్ రఫీక్ (24) సీసీటీవీ సాంకేతిక నిపుణుడిగా పనిచేస్తున్నాడు. తక్కువ ధరకు పేదలకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని వివిధ మార్గాల్లో సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసేవాడని పోలీసులు తెలిపారు. అనంతరం ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తూ లాభాలు ఆర్జిస్తున్నట్లు గుర్తించారు.రఫీక్ అక్రమ కార్యకలాపాల వల్ల పౌర సరఫరాల సంస్థతో పాటు ప్రభుత్వానికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లడంతోపాటు, ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకత దెబ్బతింటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

**ఇప్పటికే మూడు కేసులు రఫీక్‌పై ఇప్పటికే మూడు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.**
భవానీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర సంఖ్య 82/2026, మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర సంఖ్య 92/2026, మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర సంఖ్య 210/2025 కేసులు నమోదయ్యాయి.ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత, అత్యవసర సరుకుల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

**పీడీ యాక్ట్ కింద డిటైన్**
పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా సేకరించడం, నిల్వ చేయడం, ఇతర ప్రాంతాలకు తరలించడం వంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు నిందితుడిపై బ్లాక్ మార్కెటింగ్ నివారణ, అత్యవసర సరుకుల సరఫరా నిర్వహణ చట్టం--1980 కింద పీడీ చర్యలు తీసుకున్నారు.ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఎస్‌బీ(ఐ) నంబర్ 494/సీఐయూ-4/పీడీ/హెచ్‌వైడీ/2026, తేదీ 13-08-2026 ద్వారా పీడీ ఉత్తర్వులు జారీ చేశారు.కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆగస్టు 29న భవానీనగర్ పోలీసులు మహమ్మద్ రఫీక్‌ను అదుపులోకి తీసుకుని పీడీ యాక్ట్ కింద నిర్బంధించారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించినట్లు భవానీనగర్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు.పేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలించి బ్లాక్ మార్కెట్‌కు విక్రయించే వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# "మంచి ఆలోచనలు -- మంచి సమాజానికి పునాది




**అలియాబాద్ ఆగస్టు 29** మన జీవితంలో ప్రతి రోజు ప్రత్యేకమైనదే. అయితే కొన్ని రోజులు మన ఆలోచనలను, లక్ష్యాలను, బాధ్యతలను గుర్తు చేస్తాయి. 30 ఆగస్టు 2026 కూడా అలాంటి ఒక ప్రత్యేకమైన రోజు. ఈ రోజును కేవలం క్యాలెండర్‌లోని మరో తేదీగా కాకుండా, వ్యక్తిగత అభివృద్ధి మరియు సామాజిక సేవకు అంకితమైన రోజుగా భావించవచ్చు. ప్రస్తుత కాలంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మనిషి విలువలు, మానవత్వం, పరస్పర సహకారం సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారాలు. యువత క్రీడలు, విద్య, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు సాగితే దేశ అభివృద్ధికి బాటలు పడతాయి.ప్రతి వ్యక్తి తన కుటుంబం, గ్రామం, సమాజం కోసం చిన్నచిన్న సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పెద్ద మార్పుకు కారణం కావచ్చు. పర్యావరణ పరిరక్షణ, విద్య ప్రోత్సాహం, ఆరోగ్య అవగాహన, క్రీడల అభివృద్ధి వంటి అంశాల్లో భాగస్వామ్యం కావడం నేటి అవసరం.ఈ ప్రత్యేక రోజున మనం ఒక మంచి సంకల్పం తీసుకుందాం. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుందాం. సమాజ హితం కోసం మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం. యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించి, అభివృద్ధి దిశగా ముందుకు నడిపిద్దాం.
"ఒక మంచి ఆలోచన జీవితాన్ని మార్చగలదు... ఒక మంచి పని సమాజాన్ని మార్చగలదు."

# మృతుడి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా బియ్యం పంపిణీ

**రాజాపేట ఆగస్టు 29**



**రాజాపేట** మండలం సోమారం గ్రామానికి చెందిన జంగా కార్తీక్ ఇటీవల మృతి చెందగా శనివారం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసారు..లిఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ పేద, నిరుపేదలకు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకుబ్, గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మకంటి జంపయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జంగ లక్ష్మీ యాదగిరి, వార్డు సభ్యులు బొమ్మకంటి సిద్దిరాజు, జంగా యాదగిరి,చిన్నం సంపత్ కుమార్, గిరిరాజు ఆంజనేయులు, గొర్ల రాజు, పిల్లుట్ల వెంకటేష్, జంగా భానుచందర్, జంగా బాలయ్య, జంగా యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీట్--పీజీ పరీక్ష నేపథ్యంలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ (పీపుల్స్ న్యూస్)** హైదరాబాద్ నగరంలోని పలు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఆగస్టు 30న నీట్--పీజీ పరీక్ష--2026 నిర్వహించనున్న నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వల్ప నుంచి మోస్తరు ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగనుంది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, వారితో వచ్చే వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

**నాలుగు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు**
బండ్లగూడలోని ఐఓఎన్ డిజిటల్ జోన్, సికింద్రాబాద్ ప్యారడైజ్ పరిధిలోని ఇన్నోవిజన్ టెక్నాలజీస్, అబిడ్స్‌లోని మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, షేక్‌పేట్‌లోని జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ పరీక్షా కేంద్రాలుగా ఉన్నాయి.ఈ ప్రాంతాలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేరుకునే అవకాశం ఉండటంతో ఆయా మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

**ఈ జంక్షన్ల వద్ద రద్దీకి అవకాశం**
ఆగస్టు 30న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్యారడైజ్ సర్కిల్, కింగ్ కోఠి, తాజ్‌మహల్ జంక్షన్--అబిడ్స్, బండ్లగూడ జంక్షన్, సవేరా హోటల్ యూ టర్న్, లక్ష్మీనగర్, దుర్గానగర్ జంక్షన్, కేఎఫ్‌సీ జంక్షన్, రేతిబౌలి, నానల్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉందని ట్రాఫిక్ విభాగం వెల్లడించింది.

**షేక్‌పేట్ పరీక్షా కేంద్రానికి వెళ్లే విద్యార్థులకు ప్రత్యామ్నాయ మార్గాలు**
ఇదే సమయంలో పీపుల్స్ ప్లాజా నుంచి గచ్చిబౌలిలోని జీఎంసీ బాలాజీ స్టేడియం వరకు ఉదయం 4.30 నుంచి 9 గంటల వరకు హైదరాబాద్ రన్నర్స్ మారథాన్ రన్--2026 నిర్వహించనున్న నేపథ్యంలో షేక్‌పేట్ పరీక్షా కేంద్రానికి వెళ్లే విద్యార్థులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.బోరబండ, కళ్యాణ్‌నగర్, మధురానగర్, యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ వైపు నుంచి వచ్చే విద్యార్థులు వెంకటగిరి, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10 మీదుగా వెళ్లి, ఆల్కాజర్ భవనం వద్ద రోడ్ నంబర్ 36లోకి చేరుకోవాలి. అక్కడ చట్నీస్ వద్ద యూ టర్న్ తీసుకుని, క్రీమ్‌స్టోన్ వద్ద ఎడమవైపు తిరిగి హార్ట్‌కప్ జంక్షన్, రోడ్ నంబర్ 51, పక్షి సర్కిల్, న్యాయవిహార్, ఫిల్మ్‌నగర్

# రేవంత్ రెడ్డి మాటల్ని సీరియస్‌గా తీసుకోవద్దు
# సురేఖ పదవికి ఢోకా లేదు




**వరంగల్ :** కాంగ్రెస్‌లో వర్గపోరు, వచ్చే ఎన్నికల్లో పోటీపై చెలరేగుతున్న వివాదాలపై పీసీసీ చీఫ్ మహే ష్ కుమార్ గౌడ్ స్పందించారు. ఇటీవల హాట్ టాపిక్‌గా మారిన పరకాల అసెంబ్లీ టికెట్‌పై మాట్లాడిన ఆయన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాటల్ని సీరియస్‌గా తీసుకోవా ల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రేవంత్ చెప్పినంత మాత్రాన సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మళ్లీ టికెట్ ఇవ్వరు కదా అని మహేశ్ కుమార్ పేర్కొన్నారు.పరకాల టికెట్‌పై సీఎం రేవంత్ రెడ్డి మాటే ఫైనల్ కాదని, అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంత్రి కొండా సురేఖ పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె పదవి సేఫ్ అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో బీసీలకు సరైన వాటా దక్కలేదని పేర్కొన్న ఆయన.. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లానని వెల్లడించారు. 'తెలంగాణలో మంత్రి పదవుల కేటాయింపులో బీసీలకు తగిన న్యాయం జరగలేదని రాహుల్ గాంధీకి చెప్పాను. అలాంటప్పుడు సురేఖను మంత్రి పదవి నుంచి ఎందుకు తొలగిస్తాం?' అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. అంతే కాదు తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు కావడం లేదని అంగీకరించారు పీసీసీ అధ్యక్షుడు.

ఉమ్మడి వరంగల్ పర్యటనలో భాగంగా పరకాల సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి రేవూరి ప్రకాశ్ రెడ్డికే టికెట్ ఖాయమని అన్నారు. దాంతో.. మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత 2028లో నేనే పరకాల ఎమ్మెల్యే అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.

ఆమె పోస్ట్‌పై.. కొండా సురేఖపై పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు కూడా. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్.. అదేం లేదని చెప్పడం గమనార్హం

## అమెరికన్ యూనివర్శిటీ నుంచి
## డాక్టరేట్ అందుకున్న అభినవ సంతోష్



**తాండూర్ :** తాండూర్ మండల కేంద్రానికి చెందిన అభినవ కల్చరల్ సోషల్, స్పోర్ట్స్ ,ఎడ్యుకేషనల్ అండ్ అగ్రికల్చర్ డెవలంమెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశెట్టి సంతోష్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో గౌరవ డాక్టరేట్ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు.శనివారం పుదుచ్చేరిలోని కంబన్ కలైరంగం ఆడిటోరియంలో యునైటెడ్ అమెరికన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్, తమిళనాడు మాజీ న్యాయమూర్తి డాక్టర్ కే వెంకటేశన్ అధ్యక్షతన 'సామాజిక నాయకులు, దార్శనికుల - 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సంతోష్ కుమార్ 30 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, పేదలకు సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. సంతోష్ కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# పీఆర్సీ సాధనకై సెప్టెంబర్ 6న ఉద్యోగుల సంకల్ప సభ



**హైదరాబాద్:** పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల పీఆర్సీ, డీఏల సాధనతో పాటు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో సెప్టెంబర్ నెలలో పలు ఉద్యమ కార్యక్రమాలను చేపట్టాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీలోని భాగస్వామ్య సంఘాలతో హైదరాబాద్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, పెండిం గ్ డిమాండ్లు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ మీడియాకు వెల్లడించారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1ను సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలని జేఏసీ నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆరోజున రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఛైర్మన్ పిలుపునిచ్చారు.సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏల సాధనకై సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉద్యోగుల సంకల్ప సభ నిర్వహించనున్నట్లు నేతలు తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్, డిపార్ట్‌మెంటల్లీ డిఫరెంట్లీ బుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హబీబుద్దీన్, బాలస్వామి, జగదీష్ రెడ్డి, మూర్తి తదితర భాగస్వామ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో క్రాప్ హాలిడే ఏపీలో
## క్రాప్ ఫెస్టివల్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగంలో అవలంభిస్తున్న విధానం వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఏపీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండడంతో తెలంగాణలో క్రాప్ హాలిడే కు సిద్ధమవుతుండగా ఏపీలోలో మాత్రం పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలో ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరును తీసుకునే ధైర్యం చేసేది కాదని వెల్లడించారు. వెలిగొండ టన్నెల్ పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి కాగా దానితో సమానంగా ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు.నికర జలాల నుంచి 11 టీఎంసీ లు వెలిగొండ ద్వారా సాగునీరు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం చెబుతున్నా కానీ, దానికి మించి తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు రైతుల మీద ప్రేమ ఉంటే వెలిగొండ ప్రాజెక్ట్ కు నికర జలాల నుంచి నీళ్లు తీసుకోకుండా వరద జలల నుంచి మాత్రమే నీళ్లు తీసుకోవాలని ఏపీకి సూచించాలని కోరారు. కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఎస్ఏ మాత్రం క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చిందని గుర్తు చేశారు.జిల్లాలో ఉన్న రిజర్వాయర్లలో 60 టీఎంసీ ల నీరు నింపేందుకు అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఆందోళన కార్యక్రమలు చేపటనున్నా మని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆంజనేయులు, రహమాన్, మాజీ జడ్పీటీసీ నరేందర్, మాజీ ఎంపీపీ బాలరాజు, సింగిల్ విండో చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు , నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో కాదు ముమ్మాటికీ కాంగ్రెస్
# సృష్టించిన కరువే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




**సూర్యాపేట :** రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. కాలమో, ఎల్‌నినోతో వచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ సృష్టించిన కరువే నని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై ప్రభుత్వానికి దున్నపోతుపై వాన పడ్డట్టుందని ఆరోపించారు. పాము తన పిల్లలను తానే చంపుకున్నట్లు.. కాంగ్రెస్ తెలంగాణ రైతాంగాన్ని చంపుతుందని విమర్శిం చారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడంకృష్ణా, గోదావరి నీళు ఎట్లా పోతున్నాయో కేటీఆర్, తాము కళ్లకు కట్టినట్లు చూపించినం. సుందిళ్ల, అన్నారం బ్యారేజులు మంచిగున్నాయని సెంట్రల్ వాటర్ కమిషనే స్పష్టంగా తెల్చింది. 75 రోజుల్లో గోదావరిలో 150 టీఎంసీ నీళ్లను వృధాగా సముద్రం పాలు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో 150 టీఎంసీల నీటిని ఆంధ్రా పాలు చేశారని ఆరోపించారు.ఆంధ్ర సీఎం అనధికార ఉత్తరులతో అక్రమం గా నీళ్లను దోచుకు పోయారని విమర్శిం చారు. వంద శాతం రేవంత్ రెడ్డి అనుమతి తోనే జరుగుతుందని పేర్కొన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే సాగర్ గేట్లు కొంతమేరా వదిలిపెట్టారని వివరించారు. కుడికాలువకు నీళ్లిచ్చి ,ఎడమ కాలువకు ఎందుకు ఇస్తలేరని మంత్రులకు అడిగే సోయి కూడా లేదని తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో రైతాంగానికి న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని వెల్లడి ంచారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, నియోజకవర్గం ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులీయింబర్స్‌మెంట్
# విడుదల చేయాలి



**సిరిసిల్లఅర్బన్:** పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం బీజేపీ జిల్లా కమిటీ ఆ?ధ్వర్యంలో ఫీజు బకాయి– బీజేపీ లడాయి దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో ఫీజురీయంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలంటూ నినాదాలు చేయడంతోపాటు ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలిపారు. ఈ దీక్షలో పాల్గొన్న గోపీ మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తం గా చదువుకుంటున్న 40లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15వేల కోట్ల ఫీజురీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో పెట్టడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్‌లను ఇవ్వకుండా యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. వెంటనే ఫీజురీయిం బర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

దీక్షా శిబిరంలో జిల్లా ఇన్‌చార్జీ గంగాడి మోహన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యానరాంప్రసాద్, ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రంరెడ్డి, మీరాల్‌కార్ బాలాజీ, సౌల్ల క్రాంతి, వెన్నమనేన శ్రీధర్‌రావు, రేగులసంతోష్‌బాబు, మాలోత్ సాయికిరణ్ నాయక్, జలపతిరెడ్డి, కర్నె హరీష్ పాల్గొన్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం
# విఫలం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ :** ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకే సెప్టెంబర్ ఒకటి నుంచి 8వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడతున్నట్లు బీఆర్ఎస్ మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిరసన కార్యక్రమాల విజయవంతంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రభుత్వ విధానాలు అర్థంచేసుకోవడంకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు , 420 హామీలతో గద్దెనెక్కి వాటిని విస్మరించారని ఆరోపించారు. చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల కు వచ్చిన తర్వాత ఉద్యోగస్తులతోపాటు రిటైర్మెంట్ ఎంప్లాయిస్ ను ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మాట మార్చిందని అన్నారు.ప్రజలను డైవర్షన్ చేసి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావును తిట్టడమే సీఎం రేవంత్ లక్ష్యంగా పెట్టుకున్నాడని అన్నారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పెందుర్తి నుంచి శెట్టిపల్లి వరకు రోడ్డు కోసం రూ.18 కోట్లు రీ బిటి కోసం మంజూరు చేస్తే తండాలను పిలిచి అగ్రిమెంట్ చేసి, నేడు పనులను నిలిపివేసినట్లు ఆరోపించారు. రోడ్డు నిర్మించాలని కోరుతూ ఈనెల 31 న వెల్దుర్తి నుంచి శెట్పల్లి వరకు పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాలికల భద్రతకు భరోసా

**వాంకిడి:** విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలు.. ఇలా ఎక్కడ చూసినా బాలికలపై ఇటీవల వేధింపులు, అనుచిత ప్రవర్తనలు పెరిగిపోతున్నాయి. కుటుంబ ప్రతిష్టకు భంగం కలుగుతుందనో, నిందితుల బెదిరింపులకు భయపడో చాలా మంది పోలీస్టేషన్లలో ఫిర్యాదు చేసేందుకు జంకుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకు ఆకతాయిలు మరింత రెచ్చిపోతున్నారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేస్తూ... బాధితుల వివరాలు బయటకు రాకుండా నేరుగా దిల్లీ నుంచే నిందితుల ఆట కట్టించేలా కేంద్ర ప్రభుత్వం సరికొత్త డిజిటల్ ఆయుధాన్ని రంగంలోకి తెచ్చింది. ప్రత్యేక పోర్టల్ ద్వారా బాలికలకు భరోసా కల్పిస్తోంది. నివారణలో కేంద్ర ప్రభుత్వం అనే వెబ్‌సైట్‌ను తెచ్చింది. వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే హోమ్ పేజీపై ఫిర్యాదుల విభాగం కనిపిస్తుంది. ఈ బాల్ నిదాన్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. సంఘటన వివరాలు, ప్రదేశాన్ని నమోదు చేసి ఘటనకు సంబంధించిన ఫొటోలు, ఆడియో, వీడియో క్లిప్పింగులు ఉంటే అప్‌లోడ్ చేసి సబ్‌మిట్ చేయాలి. ఈ పోర్టల్‌లో ఫిర్యాదులపై ఢిల్లీలోని కేంద్ర ప్రత్యేక బృందం పర్యవేక్షణలో విచారణ సాగుతుంది.

# యానాం రేవులో భారీ ధర పలికిన పులసలు
## 1.3 కిలోలకు రూ.31,500 ధర



ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలంపాటలో ఈ రెండు చేపలను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31,500 కు కొనుగోలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మత్స్యకారులకు 1.3 కేజీల బరువున్న రెండు పులస చేపలు చిక్కాయి. వాటికి నిర్వహించిన వేలంలో మత్స్యకార మహిళ పార్వతి పాల్గొన్నారు. ఒక చేపను రూ. 24,000 కు, మరో చేపను రూ.7,500 కు మొత్తం రూ.31,500కు ఆమె దక్కించుకున్నారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడంకాగా ఈ ఏడాది మగ పులసకు ఇంత భారీ ధర పలకడం ఇదే తొలిసారని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. నెల రోజుల క్రితం దొరికిన 1.250 కేజీల పులస రూ.14,000 పలికింది. ఈ ఏడాది వాతావరణ మార్పుల కారణంగా పులసల లభ్యత గణనీయంగా తగ్గింది. ఎల్‌నినో ప్రభావంతో గోదావరికి వరదలు ఆలస్యం కావడమే ఇందుకు ప్రధాన కారణం. సాధారణంగా జూలై, ఆగస్టు నెలల్లో గోదావరికి ఎర్ర నీరు వచ్చినప్పుడు పులసల రాక మొదలవుతుంది. కానీ ఈసారి వరదలు ఆలస్యం కావడంతో చేపలు చాలా తక్కువగా వలకు చిక్కుతున్నాయి. దాంతో వీటికి డిమాండ్ పెరిగి వేలంలో భారీ ధరలు పలుకుతున్నాయి.

సముద్రంలో ఉండే ఇలస చేప, గుడ్లు పెట్టేందుకు గోదావరి ప్రవాహానికి ఎదురీదుతుంది. ఈ క్రమంలోనే అది పులసగా మారుతుంది. దీని రుచి అద్భుతంగా ఉండటంతో తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పులస కోసం గోదావరి జిల్లాలకు వస్తుంటారు. అరుదుగా దొరకడం, అమోఘమైన రుచి కారణంగానే దీనికి ఇంతటి డిమాండ్ ఏర్పడింది.

# విశాఖ సినిమా రాజధాని కాబోతుంది
## దర్శకుడు మెహర్ రమేశ్



విశాఖ త్వరలో సినిమా రాజధాని కాబోతుందని దర్శకుడు మెహర్ రమేశ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో విశాఖ అభివృద్ధి చెందుతుందని అన్నారు. విశాఖలో ఎక్కువ షూటింగ్స్ జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. గూగుల్, ఐటీ హబ్‌గా విశాఖ అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు.ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతుగా నిలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్‌రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు సినీ రంగం పరంగా విశాఖ అభివృద్ధి జరుగుతుందని ఏపీఎఫ్‌డీసీ చైర్మన్ భరత్ భూషణ్ అన్నారు. విశాఖలో డబ్బింగ్స్‌కి ఎటువంటి ఇబ్బంది రాకుండా అనేక రకాల డబ్బింగ్ థియేటర్స్‌ను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. త్వరలో విశాఖలో నేషనల్ కానీ, నంది అవార్డ్స్ కానీ జరిగే విధంగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సినిమా షూటింగ్స్ పరంగా సింగిల్ విండో విధానాన్ని అతి కొద్ది రోజుల్లో తీసుకువస్తామని తెలిపారు. గతంలో కొన్ని సబ్సిడీలు ఆగిపోయాయని, ఇప్పుడు అవన్నీ విడుదల చేస్తున్నామని వెల్లడించారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'రాను న్న రోజుల్లో ఆంధ్రాలో షూటింగ్స్ జరిగే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. ఒక సంవత్స రంలో విడుదలయ్యే 200 సినిమాలలో.. దాదాపు 180 కన్నా ఎక్కువ చిన్న సినిమాలే ఉంటున్నాయి. సినీ పరిశ్రమ బ్రతుకుతుంది అంటే అది కేవలం చిన్న సినిమాల వల్లే. సినిమాలో విషయం ఉంటే ఎవరితో పని లేదు. టికెట్స్ ధరలు పెంచే విషయంలో ఎలా ంటి రాజీ లేదు' అని అన్నారు.

# సింహాద్రి అప్పన్న ఆలయంలో
## ముగ్గురు ఉద్యోగుల సస్పెండ్




**విశాఖపట్నం:** సింహాద్రి అప్పన్న దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. మరో ఉద్యోగికి షోకాజ్ నోటీసు ఇచ్చారు. దేవస్థానంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి ఎన్. నయనారుపై భక్తుల నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. రూ.300 క్యూలైన్ టికెట్ల కోసం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని, వారికి టికెట్లు ఇవ్వలేదని తెలుస్తోంది.ఈ క్రమంలో నీలాద్రి గుమ్మం వద్ద టికెట్ లేకుండా వచ్చిన కొంతమంది భక్తులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అడ్డుకుని ప్రశ్నించారు. తాము డబ్బులు చెల్లించినా టికెట్ ఇవ్వలేదని భక్తులు అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు సంబంధిత కౌంటర్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నయనారు వద్ద లెక్కలో లేని అదనపు రూ.4,700 నగదు ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా.. విధుల్లో మద్యం సేవించినట్లు ఆరోపణలు రావడంతో బి. సన్యాసిరావుపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అలాగే శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కె. అప్పలరాజు విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించి ఆయనను కూడా సస్పెండ్ చేశారు. మరోవైపు కప్పస్తంభం వద్ద విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి అరుణ్‌కు మాంకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. విధుల్లో నిర్ల క్ష్యంపై వివరణ ఇవ్వాలని అధికారులు ఆదేశించారు.

# ఆస్పత్రిలో వ్యక్తి మృతి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ



**ఏలూరు:** జిల్లాలోని దారుణ ఘటన చోటు చేసుకుంది. జంగారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వ్యక్తి మృతిచెందాడు. అయితే వైద్యుల నిర్లక్ష్యం వల్లే చనిపోయాడంటూ బంధువులు ఆందోళనకు దిగారు. డ్యాంగే నగర్‌కు చెందిన మంగరాజు మధ్యాహ్నం ఆస్పత్రిలో చేరాడు. అతడిని పరీక్షించిన వైద్యులు లివర్, కిడ్నీ ఇన్ఫెక్షన్లు ఉన్నాయంటూ తెలిపారు. చికిత్స చేయాల్సి ఉంటుందని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఇన్ పేషెంట్‌గా చేర్చుకుని మంగరాజుకు సెలైన్ పెట్టారు. అయితే సెలైన్ ఎక్కిస్తుండగా కొద్దిసేపటికే బాధితుడు స్పృహతప్పి పడిపోయాడు. అతడిని పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు.

అత్యవసర వైద్యం అందించకపోవడం వల్లే మంగరాజు ప్రాణాలు పోయాయని కుటుంబసభ్యులు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆస్పత్రి వద్ద కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటడం
## తెలియదు ఎమ్మెల్సీ నాగబాబు




ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి చెట్లు నరకడం తప్ప, నాటాలనే ఆలోచన రాలేదని అన్నారు. తమది నరికే సంస్కృతి కాదని, నాటే సంస్కృతి అని స్పష్టంచేశారు. హరితాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో నిర్వహించిన 'అశ్వత్థ నారాయణ వివాహం' కార్యక్రమంలో నాగబాబు తన అర్ధాంగి పద్మజతో కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఆయన దంపతులు రావి-వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. అడవుల నరికివేత, విచక్షణారహిత మైనింగ్ వంటి చర్యలతో మనమే భూమాతను గాయపరుస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమం త్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు తనకు ఒకేరకమైన ఆలోచనలు ఉన్నాయని నాగబాబు తెలిపారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే తమను ఒకే వేదికపైకి తెచ్చిందని అన్నారు.

భారతీయ సంప్రదాయంలో రావి, వేప చెట్లకు విశిష్ట స్థానం ఉందని, వాటిని కలిపి నాటడం వల్ల జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం రూ.24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పీవీ చలపతిరావు ఆయనకు వివరించారు. ఈ నిర్మాణం కోసం తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను నరికి .. వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేయడంపై ఆయన అధికా రులను అభినందించారు.


ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ పీవీ చలపతిరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ హిమశైలజ తది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌కు వెన్నుపోటుదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డే
## మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీలో ప్రస్తుతం నంబర్-2 వైఎస్ జగన్, నంబర్-1 సజ్జల రామకృష్ణరెడ్డి అని ఆరోపించారు.ఈ మేరకు శనివారం విడుదల చేసిన బహిరంగ లేఖలో అనేక సంచలన, ఆసక్తికర వ్యాఖ్యలు ప్రాదాన్యాన్ని సంతరించుకున్నాయి.వైఎస్ జగన్‌కు సజ్జల వెన్నుపోటు పొడుస్తూ ఆయనకు తెలవకుండా టీడీపీతో కలిసి ఎలా పని చేయాలో , ఏ కేసులూ లేకుండా ఎలా చేసుకోవాలో అక్కడ ఉన్న కోటరీ నాయకుడికి తెలిసినంత మరెవరికి తెలియదని సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు చేశారు. నమ్మక ద్రోహి అంటూ తనపై సజ్జల సోషల్ మీడియాలో దుష్ప్రచార పోస్టులపై విజయ సాయిరెడ్డి స్పందించారు. తాను నమ్మక ద్రోహినే అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకుని, సీబీఐ, ఈడీ చార్జిషీట్‌లో నా పేరు లేకుండా చేసుకునే వాడిని, జగన్‌కు నమ్మకస్తుడిని అనే ఒకే ఒక్క కారణంగా జగన్‌గారితో పాటు ప్రతి చార్జిషీట్‌లో నన్ను ఏ-2గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని అన్నారు. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే తనను 15 నెలలు జైల్లో పెట్టారని, నమ్మక ద్రోహం నా రక్తంలో ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడినని స్పష్టం చేశారు.2024 ఎన్నికల తరువాత తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో తనను ఏ-5గా, సీపోర్టు కేసులో ఏ-2గా చేర్చారని తెలిపారు. గడిచిన రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో సకలశాఖ మంత్రి ( సజ్జల ) పేరు మాత్రం ఇంతవరకు ఏ చార్జిషీట్‌లోనూ లేదని ఆరోపించారు. జగన్‌ను రెండు సంవత్సరాలు నోరు తెరచి ఒక్క మాట మాట్లడలేదని, కోటరీ కారణంగా జరిగిన అవమానాలతో పార్టీ నుంచి బయటక వచ్చానని మరోసారి లేఖలో గుర్తు చేశారు.ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవడంపార్టీ పెడతానేంటే తనను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. నేరుగా గెలిచేందుకే ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం చేస్తానని, అప్పట్లో ప్రభుత్వాన్ని, ఇప్పుడు పార్టీని కబాజా చేసి జగన్‌ను రోజు మోసం చేస్తూ కోవర్ట్ రాజకీయం చేయడం చేత కాదని విజయ సాయిరెడ్డి వెల్లడించారు. జగన్‌ను నమ్మక ద్రోహం చేయలేదు. చేయను. పార్టీలో ఉండి ఎవరు కోవర్టుగా పనిచేస్తున్నారో ఎవరు నమ్మక ద్రోహం చేస్తున్నారో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఆలాలోచన చేసుకోవాలని సూచించారు.

# అన్నమయ్య జిల్లాలో దారుణం భార్యను కత్తితో నరికి హత్య చేసిన భర్త.




**అన్నమయ్య:** జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మదనపల్లి మండలం జగన్ కాలనీలో భార్య దండామణిని ఆమె భర్త మధుకర్ రెడ్డి కత్తితో నరికి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న భార్యతో మధుకర్ రెడ్డి గొడవకు దిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన మధకర్ కత్తితో దాడి చేసి భార్యను హతమార్చినట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు మధుకర్ రెడ్డి పాత నేరస్థుడిగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. అతడిపై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నమోదైన ఓ క్రిమినల్ కేసులో అతడు పదేళ్లపాటు జైలు శిక్ష అనుభవించినట్లు అధికారులు తెలిపారు. సుమారు 15 రోజుల క్రితమే జైలు నుంచి విడుదలై మదనపల్లికి వచ్చిన మధుకర్ రెడ్డి.. భార్య దండామణితో గొడవకు దిగినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల ఖచ్చితమైన కారణం, ఘటనకు దారితీసిన పరిస్థితులపై విచారణ కొనసాగుతోంది.

# నమ్మకద్రోహిని అయితే అప్పుడే
## అప్రూవర్‌గా మారేవాడిని విజయసాయిరెడ్డి




**అమరావతి:** వైసీపీలో తనపై జరుగుతున్న ప్రచారానికి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. నమ్మకద్రోహిని అయితే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడిని అని అన్నారు. తనపై వైసీపీకి చెందిన 'కోటరీ' నాయకులు సోషల్ మీడియాలో నమ్మకద్రోహి అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని విజయ సాయిరెడ్డి ఆరోపించారు. తాను జగన్‌కు నమ్మకస్తుడిగా ఉన్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వం తనను జగన్‌తో పాటు పలు చార్జ్‌షీట్లలో గా చేర్చిందని పేర్కొన్నారు. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే, తాను 15 నెలలు జైలు జీవితం గడిపానని, తనలో నమ్మకద్రోహం ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడినని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల తర్వాత తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్ కేసులో ా5గా, కాకినాడ సీ పోర్ట్ కేసులో ా2గా చేర్చారని విజయసాయి ఆరోపించారు.

2019 ఎన్నికల తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం పార్టీలో పెరిగిందని.. ఆయన రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించారని విజయసాయిరెడ్డి విమర్శించారు. జగన్‌ను ఎవరూ కలవకుండా అడ్డుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు ఆయనకు దూరం కావడానికి కూడా సజ్జలే కారణమని ఆరోపించారు. 'కోటరీ' నాయకుడి వల్ల అవమానాలు భరించలేక. ఆత్మగౌరవాన్ని చంపుకొని పార్టీలో కొనసాగలేక రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని చెప్పారు. జగన్‌కు వెన్నుపోటు పొడిచి కేసులు లేకుండా చేసుకోవడం తనకు తెలియదని, కోవర్టు రాజకీయాలు తనకు చేత కావని స్పష్టం చేస్తూ.. 'కోటరీ' నాయకుడి చేతిలో జగన్ బందీ అయ్యారని విజయసాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# దేశానికే ఆదర్శంగా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి:** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు.అరకు నుంచి తిరుపతి వరకు, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించాన్నారు.

రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) సందర్భంగా తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యోగులను రెచ్చగొట్టేలా బొప్పరాజు
## వ్యవహరిస్తున్నారు మంత్రి అనగాని



**అమరావతి:** ఏపీ జేఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు వైఖరిపై ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలు చేసేందుకు తమ ప్రభుత్వం చర్చలు జరుపుతోందని తెలిపారు. ఈ సమయంలో ఉద్యోగులను రెచ్చగొట్టేలా బొప్పరాజు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వెలగపూడిలోని సచివాలయంలో ఈరోజు (శనివారం) మీడియాతో మంత్రి అనగాని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలే అజెండాగా బొప్పరాజు పనిచేస్తున్నారా. లేక పొలిటికల్ అజెండాతో పని చేస్తున్నారా. అని ప్రశ్నించారు. బొప్పరాజు వ్యవహార శైలిపై పలు అనుమానాలు వస్తున్నాయని అన్నారు. ఉద్యోగులకు - ప్రభుత్వానికి ఉన్న సఖ్యతను చెడగొట్టడానికి బొప్పరాజు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

**ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపుతున్నాం..**

జగన్ హయాంలో పెట్టిన బకాయిలనూ కూటమి ప్రభుత్వమే పెట్టిందనే రీతిలో బొప్పరాజు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి అనగాని ఆగ్రహించారు. రెండేళ్లలో ప్రభుత్వం ఇచ్చిన నిధుల గురించి కనీసం ప్రస్తావించకపోవడం చూస్తుంటే బొప్పరాజు ఆలోచనా ధోరణి ఏంటో అర్థమవుతోందని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై బొప్పరాజుతో సహా వివిధ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. ఆర్థిక కష్టాలున్నా... ప్రభుత్వం ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలోని పెండింగ్ బిల్లులను చాలా వరకు చెల్లించామని అన్నారు.. ఇంకా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపచేశామని స్పష్టం చేశారు. సీపీఎస్ కాంట్రిబ్యూషన్‌ను వైసీపీ హయాంలో సొంత అవసరాలకు వాడుకుంటే... తిరిగి వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

**ఉద్యోగుల ఖాతాల్లోని సొమ్మును వాడుకున్నారు..**

ఉద్యోగుల ఖాతాల్లోని సొమ్మును కూడా జగన్ హయాంలో తమ అవసరాలకు వాడుకున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు. వాటని తిరిగి ఉద్యోగుల ఖాతాల్లో తాము వేశామని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ తాము చెల్లించామని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఇంకా చాలా చేశామని అన్నారు. విడతల వారీగా వేల కోట్లు ఉద్యోగుల బకాయిల నిమిత్తం చెల్లిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులను, ఉద్యోగ సంఘాలను తాము గౌరవిస్తున్నామని, చర్చలు జరుపుతున్నామని అన్నారు. జగన్ హయాంలో రివర్స్ పీఆర్సీ ఇచ్చారని.. జీతాల్లో నుంచి రికవరీ పెట్టారని... ఇలాంటి వాటిని బొప్పరాజు మరిచారో.. మరిచినట్లుగా నటిస్తున్నారోనని ఎద్దేవా చేశారు.

**బొప్పరాజు ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారు..**

జగన్ హయాంలోని పాపాలను కూడా కూటమి ప్రభుత్వం ఖాతాలో వేసి బొప్పరాజు ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు. బొప్పరాజు వ్యవహారశైలిని ఉద్యోగులూ గమనించాలని కోరారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న పనులను అడ్డుకునేలా బొప్పరాజు వ్యవహార శైలి ఉందని ఆగ్రహించారు. ఉద్యోగుల అజెండా కంటే.. పొలిటికల్ అజెండానే బొప్పరాజు అమలు చేస్తున్నట్లుగా కన్పిస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబును అవమానించేలా, అవహేళన చేసేలా బొప్పరాజు సభ నిర్వహించారని మండిపడ్డారు. వ్యవహరిస్తున్నారో ఉద్యోగులు గమనించాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# నేపాల్ వరదల్లో చిక్కుకున్న వంద మంది

## మహారాష్ట్ర యాత్రికులు రక్షించిన బీహార్ ప్రభుత్వం



**పాట్నా:** నేపాల్‌లో అకస్మాత్తుగా సంభవించిన వరదల కారణంగా మహారాష్ట్రకు చెందిన వంద మంది యాత్రికులు ఖాట్మాండూలో చిక్కుకుపోయారు. మహారాష్ట్ర అభ్యర్థన మేరకు బీహార్ ప్రభుత్వం స్పందించింది. నేపాల్ సరిహద్దు ద్వారా వారిని సురక్షితంగా బీహా ర్‌కు తరలించింది. ఆ తర్వాత ప్రత్యేక రైలు కోచుల్లో వారి సొంత రాష్ట్రానికి పంపింది. మహారాష్ట్రకు చెందిన సుమారు వంద మంది యాత్రికులు నేపాల్ వెళ్లారు. అక్కడ సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా చిక్కుకుపోయారు.కాగా, తమ వారిని కాపాడాలన్న మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనపై బీహార్ ప్రభుత్వం స్పందించింది. బీహార్ సీఎం ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి, విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి పర్యవేక్షణలో సీతామర్హి జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు చేపట్టింది. ఆగస్ట్ 28న మహారాష్ట్ర యాత్రికులను నేపాల్ సరిహద్దు ద్వారా సీతామర్హికి సురక్షితంగా తరలించింది. అక్కడ వారికి ఆహారం, తాగునీరు, ఇతర అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేశారు.
అనంతరం మహారాష్ట్ర యాత్రికులను సీతామర్హి నుంచి పాట్నాకు తరలించారు. ఆగస్ట్ 29న తెల్లవారుజామున సుమారు 2.30 గంటలకు బీహార్ రాజధానికి వారు చేరుకున్నారు. పాట్నా జిల్లా యంత్రాంగం వారికి వసతి కల్పించింది. భోజనం, బస ఏర్పాట్లు చేసింది. వైద్య పరీక్షలు, ఇతర అవసరమైన సదుపాయాలు కూడా కల్పించారు.
మరోవైపు మహారాష్ట్ర యాత్రికులను రైలులో వారి రాష్ట్రానికి తరలించేందుకు బీహార్ ప్రభుత్వం రైల్వే బోర్డును సంప్రదించింది.
ఈ నేపథ్యంలో పాట్నా-పూర్ణ ఎక్స్‌ప్రెస్‌కు రెండు అదనపు కోచ్‌లను జత చేశారు. ఆ రైలులో ప్రయాణించిన మహారాష్ట్ర యాత్రికులు సురక్షితంగా తమ రాష్ట్రానికి తిరిగి చేరుకున్నారు.
బీహార్ ప్రభుత్వంతో పాటు సీతామర్హి, పాట్నా జిల్లాల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎవరెస్ట్ కు భారీ షాక్ మూడు

## రకాల మసాలాలపై నిషేధం




దేశవ్యాప్తంగా ఆహార ఉత్పత్తుల నాణ్యత, హోటళ్లలో పరిశుభ్రతపై ఇటీవల తనిఖీలు ఎక్కు వయ్యాయి. నిర్దేశించిన ప్రమాణాలు లేని ప్రొడక్ట్స్‌పై చర్యలు తీసుకుంటున్న భారత ఆహార భద్రత, ప్రమాణాల సంఃతాజాగా ఎవరెస్ట్ ఉత్పత్తులపై నిషేధం విధించింది. ఆ కంపెనీకి చెందిన మూడు రకాల మసాలాను పరీక్షించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ నాణ్యత లోపాన్ని గుర్తించింది. వెంటనే సదరు ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసింది.ఆహార ఉత్పత్తుల్లో దూసుకెళ్తున్న ఎవరెస్ట్ బ్రాండ్‌కు భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ పెద్ద షాకిచ్చింది. ఎవరెస్ట్ కంపెనీకి సంబంధించిన మూడు రకాల మసాలాలపై నిషేధం విధించింది ఎఫ్ఎస్ఎస్ఏఐ. ఒక వినియోగదారుడి ఫిర్యాదు మేరకు ముంబై, అంబెర్గావ్(గుజరాత్)లోని ఎవరెస్ట్ మసాలా తయారీ యూనిట్ల నుంచి శాంపిల్స్ సేకరించారు అధికారులు.ఇంగువ(అసఫోటిడా), లాల్జీ గొధూ నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించగా ఈ ఉత్పతుల్లో నాణ్యత కొరవడడం బయటపడింది. వీటితో పాటు ఎగ్ కర్రీ మసాలా, చికెన్ మసాలా, గరం మసాలా తయారీ కూడా ఆమోదయోగ్యంగా లేదు. దాంతో, నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుండా తయారు చేసి విక్రయిస్తున్న ఈ మూడు రకాల అమ్మకాలపై కొరడా ఝులిపించింది. అంతేకాదు నిబంధనల ఉల్లంఘనకు కారణాలతో పాటు నిర్దేశిత ప్రమాణాలు పాటించడంకోసం తీసుకోబోయే చర్యలను తమకు వివరించాలని ఎవరెస్ట్ బ్రాండ్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు స్పష్టం చేశారు.
15 నుంచి 32 శాతం పిండిపదార్థం
ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం 2006 నిబంధన ప్రకారం.. ఇంగువలో ఆల్కహాల్‌లో కరిగి పోయే పదార్థం కనీసం 5 శాతం ఉండాలి. కానీ, ఎవరెస్ట్ ఇంగువలో ఇది సున్నా నుంచి మూడు శాతమే ఉంది. అంతేకాదు తయారీ సమయంలో అవసరమైన దానికంటే 30 -- 40 శాతం తక్కువ ముడి ఇంగువ వాడు తున్నారని అధికారులు వెల్లడించారు. లాల్‌జీ గోధూ యూనిట్ నుంచి సేకరించిన ఆరు రకాల ముడి ఇంగువలో.. 15 నుంచి 32 శాతం పిండిపదార్థం ఉంది. అయితే.. నిర్దే శిత ప్రమాణాల ప్రకారం స్టార్చ్ మోతాదు ఒక్క శాతం మించకూడదు.

# పక్కా ప్లాన్ పెంపుడు కుక్క నోటికి

## టేప్ అంటించి బంగారం నగదు చోరీ



**బిహార్ :**బిహార్‌లో ఒక పెంపుడు కుక్క నోటికి టేప్ అంటించి దొంగలు చోరీకి పాల్పడ్డారు. బారీ ఎత్తున నగలు, నగదు దోచుకెళ్లారు. ఈ ఘటన బిహార్, ఔరంగాబాద్ జిల్లా, ముఫ్ఫసిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భర్వార్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భర్వార్ గ్రామంలో అలోక్ సింగ్ ఇల్లు ఊరి మధ్యలోనే ఉంటుంది. శుక్రవారం రాఖీ ఎ కావడంతో అలోక్ సింగ్ కొడు కులు.. వారి సోదరి ఇంటికి వెళ్లారు.
తల్లిదండ్రులు, బంధువులు వేరే ఇంటిలో ఉంటున్నారు. దీంతో శుక్రవారం ఇంట్లో అలోక్ సింగ్, అతడి భార్య మాత్రమే ఉన్నారు. పైగా రాత్రి వారిద్దరూ వేర్వేరు గదుల్లో పడుకున్నారు. రాత్రి బాగా వర్షం పడింది. దీంతో ఎవరి ఇంట్లో వాళ్లు ఉండిపోయారు. ఈ క్రమంలో అర్ధరాత్రి ఇంట్లోకి దొంగలు చొంబడ్డారు. అరుగు మీద ఉన్న పెంపుడు కుక్క అరవకుండా నోటికి టేప్ అంటించారు. దీంతో కుక్క నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఇంట్లో దొంగతనానికి శబ్దాలు వినిపించకుండా కూలర్ ఆన్ చేశారు. అది భారీ శబ్దం చేసింది. ఇటు వర్షం సౌండ్.దీంతో లోపలి గదుల్లో నిద్రపోతున్న వారికి ఇంట్లో ఏం జరుగుతుందో తెలియరాలేదు. దొంగలు వివి ధ గదుల తాళాలు పగులగొట్టి, ఇంట్లోని దాదాపు రూ.4 లక్షల వరకు విలువైన బంగా రం, రూ.40,000 నగదు ఎత్తుకెళ్లారు. ఉదయం ఆ దంపతులు తీరిగ్గా లేచేసరికి, ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు.
దీనిపై బాధి తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ చోరీ జరిగిన విధానం చూస్తుంటే పక్కా ప్లాన్‌తోనే జరిగినట్లు అనిపిస్తోంది.

# ఎస్సీ కోటా వివాదం జితన్ మాంఝీ

## రాజీనామా చేయాలన్న చిరాగ్ పాశ్వాన్



**పాట్నా:** బీహార్‌కు చెందిన ఇద్దరు కేంద్రమంత్రుల మధ్య ఎస్సీ కోటాపై వివాదం తీవ్రస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో జితన్ రామ్ మాంఝీ, ఆయన కుమారుడు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయాలని కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ మిత్రపక్షాలైన బీహార్‌కు చెందిన కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జేపీ (రామ్ విలాస్), మరో కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హెచ్ఏఎం(ఎస్) మధ్య విభేదాలు తలెత్తాయి.
కాగా, అత్యంత వెనుకబడిన దళిత వర్గాలలో ఒకటైన 'ముషాహర్' సామాజిక వర్గానికి చెందిన జితన్ మాంఝీ పార్టీ హెచ్ఏఎం, ప్రస్తుత రిజర్వేషన్ల వ్యవస్థలోనే ఎస్సీ, ఎస్టీలకు ఉప కోటాలను సమర్థించింది. అత్యంత బలహీన, చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల ప్రయోజనాలు అందేలా చూడటానికి సమీక్ష అవసరమని మాంఝీ కుమారుడైన బీహార్ మంత్రి సంతోష్ కుమార్ సుమన్ అభిప్రాయపడ్డారు.'రిజర్వేషన్ల రద్దు గురించి మేం మాట్లాడటం లేదు. రిజర్వేషన్లను మరింత న్యాయబద్ధంగా, సమర్థవంతంగా మార్చడం గురించి, అణగారిన వర్గాలకు అవి వాస్తవంగా చేరేలా చూడటం గురించి మేం మాట్లాడుతున్నాం' అని ఆయన అన్నారు.
అలాగే పాశ్వాన్, రవిదాస్ వంటి కొన్ని వర్గాలకే దళిత రిజర్వేషన్ల ప్రయోజనాలు పరిమితమయ్యాయని సంతోష్ కుమార్ సుమన్ ఆరోపించారు. అదే సమయంలో అనేక ఇతర దళిత వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని అన్నారు. తన ముషాహర్ వర్గానికి చెందిన ఒక్కరు కూడా ఐఏఎస్ అధికారి కాలేదని ఆయన ఎత్తిచూపారు.మరోవైపు కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జేపీ (రామ్ విలాస్), ఎస్సీ వర్గంలో ఉప కోటాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి మాంఝీ కుమారుడైన బీహార్ మంత్రి సంతోష్ కుమార్ సుమన్ వాదనను శనివారం ఆయన ఖండించారు. 'క్రీమీ లేయర్ ఎందుకు ఉండకూడదని అడిగేవారు ముందుగా రిజర్వేషన్ ప్రయోజనాలను వదులుకోవాలి. జితన్ రామ్ మాంఝీ క్రీమీ లేయర్ భావనను నమ్మితే, ఆయన ముందుగా రాజీనామా చేయాలి. ఆయన కుమారుడు కూడా రాజీనామా చేయాలి' అని మీడియాతో అన్నారు.కాగా, ఎస్సీలలోని అన్ని వర్గాలు ఐక్యంగా ఉన్నాయని చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. ఆర్థిక ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్‌ను నిర్ణయించడానికి రాజ్యాంగంలో ఎలాంటి నిబంధన లేదని స్పష్టం చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌లో ఉప-కోటాలు లేదా క్రీమీ లేయర్‌ను ప్రవేశపెట్టడం వల్ల సామాజిక న్యాయం అసలు ఉద్దేశ్యాన్నే దెబ్బతీస్తుందని, సామాజిక న్యాయం కోసం చేసే పోరాటం అర్థరహితం అవుతుందని చెప్పారు. అప్పుడు దళితులు వివక్షను ఎదుర్కొంటూనే ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఆర్థిక ప్రమాణాల ఆధారంగా వారు ఇప్పటికీ ఒక ఉన్నత వర్గాన్ని కోరుకుంటే, అప్పుడు ఆయనే (మాంఝీ) మొదటగా తప్పుకోవాలి అని మరోసారి అన్నారు.

### మమతా బెనర్జీకి షాక్ కోర్టు నిబంధనలు


### ఉల్లంఘించినందుకు ఎఫ్ఐఆర్ నమోదు



**పశ్చిమ బెంగాల్:** మాజీ సీఎం మమతా బెనర్జీకి షాక్ తగిలింది. కోర్టు నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. ఆగష్టు 28, శుక్రవారం కోల్‌కతాలో తృణమూల్ ఛాత్ర పరిషత్ (టీఎంసీపీ) ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం జరిగింది. టీఎంసీపీ అంటే టీఎంసీకి చెందిన విద్యార్థి విభాగం.ఈ కార్యక్రమం నిర్వహించుకునేందుకు కోల్‌కతా హైకోర్టు పలు సూచనలు, నిబంధనలతో అనుమతించింది. దీని ప్రకారం కోల్‌కతాలోని క్యాథెడ్రల్ రోడ్డులోని ఒకవైపు మాత్రమే కార్యక్రమం నిర్వహించుకోవాలి. కానీ, రెండోవైపు కూడా నిర్వాహకులు కార్యక్రమం నిర్వహించారు. వాహనాల రాకపోకలకు అడ్డుతగిలారు. ఇదే సమయంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా నేతలు ప్రవర్తించారు. బ్యారికెడ్లు దాటుకుంటూ, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించారు. దీంతో నిర్వాహకులపై హస్టింగ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.
ఇప్పటికే శుక్రవారం టీఎంసీ అగ్రనేత అభిషేక్ బెనర్జీపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తాజాగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎస్ఐ అపు బైద్య ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి మమతా బెనర్జీ హాజరయ్యారు. దీంతో ఆమెపై కేసు నమోదు చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఇతర నేతలపై కూడా కేసు నమోదైనట్లు తెలుస్తోంది.

# కిడ్నాప్ చేసి చెట్టుకు కట్టేసి యువతి దహనం

## చికిత్స పొందుతూ 54 రోజుల తర్వాత మృతి



**చండీగఢ్:** చండీగఢ్‌లో దారుణం జరిగింది. ఒక యువతిని కిడ్నాప్ చేసి, చెట్టుకు కట్టేసి దహనం చేశారు నిందితులు. ఆ యువతి 54 రోజులు చికిత్స పొందుతూ గత బుధవారం మరణించింది. తన కుమార్తె మృతిపై బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. చండీగఢ్‌లోని సెక్టార్ 123లో ఉండే మంజీత్ కౌర్ (28) అనే యువతి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరు తెచ్చుకుంది.ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు 1.46 లక్షల మంది ఫాలోవర్లున్నారు. జూలై 3న ఆమె శుభి, పిండా అనే వ్యక్తుల్ని కలవడానికి సెక్టార్ 34లోని ఒక లిక్కర్ షాప్ వద్దకు వెళ్లింది. మంజీత్ అక్కడకు వెళ్లగానే వారు ఆమెను కారులో ఎక్కించుకుని, మోరిండా వైపు తీసుకెళ్లారు. అక్కడి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి, చెట్టుకు కట్టేసి ఆమెను దహనం చేశారు. పక్కనే ఉన్న ఒక వ్యక్తి వచ్చి, మంటల్ని ఆర్పాడు. అనంతరం ఆమెను మొహాలిలోని ఒక ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత జూలై 9న మెరుగైన చికిత్స కోసం చండీగఢ్‌లోని పీజీఐ ఆస్పత్రికి తరలించారు.
అప్పటికే ఆమె శరీరం కాలిపోవడంతో కోమాలో ఉండిపోయింది. ఆగష్టు 5న కోమాలోంచి బయటకు వచ్చింది. మంజీత్.. కోమాలోంచి బయటకు వచ్చిన తర్వాత జరిగిన విషయం చెప్పింది. తర్వాత ఆగష్టు 26న మరణించింది. మృత్యువుతో 54 రోజులు పోరాడి ప్రాణాలు కోల్పోయింది. అయితే, పోలీసులు ఆమె వాంగ్మూలం తీసుకోలేదని తల్లి కాంతా దేవి ఆరోపించింది. మంజిత్ భర్త నుంచి విడాకులు తీసుకోగా.. ఆమెకు ఏడేళ్ల కొడుకు ఉన్నాడని ఆమె తల్లి తెలిపింది. మంజీత్ మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులపై కిడ్నాప్, మర్డర్ సహా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

## వీళ్లు నన్ను చంపేస్తారు గర్భిణీ ఆందోళన ప్రసవం తర్వాత తల్లీ బిడ్డ మృతి

**భోపాల్:** ఒక నిండు గర్భిణీ ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అయితే అక్కడి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం, చికిత్సపై ఆమె ఆందోళన చెందింది. 'వీళ్లు నన్ను చంపేస్తారు. నన్ను ఇంటికి తీసుకెళ్లండి' అని వేడుకున్నది. ప్రసవం తర్వాత ఆ మహిళతో పాటు శిశువు మరణించారు. ఈ నేపథ్యంలో ఆమె ఆం దోళనకు చెందిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హత్వా ప్రాంతానికి చెందిన 25 ఏళ్ల కల్పన వివాహం తర్వాత తొలిసారి గర్భం దాల్చింది. తన మొదటి బిడ్డ ప్రసవం కోసం ఆమె ఎంతో ఆశగా ఎదురుచూసింది.
కాగా, ఆగస్ట్ 25న రాత్రి వేళ కల్పనకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు రేవాలోని సంజయ్ గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెను అడ్మిట్ చేశారు. ఆగస్ట్ 26న రాత్రి సుమారు 8:30 గంటలకు ఆమెకు సిజేరియన్ నిర్వహించగా బిడ్డకు జన్మనిచ్చింది. అయితే ప్రసవం జరిగిన కొది సేపటికే కల్పన, నవజాత శిశువు మరణించారు.మరోవైపు ప్రసవానికి ముందు ఆ ప్రభుత్వ ఆసుపత్రిలోని చికిత్స, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై కల్పన తీవ్ర ఆందోళన చెందింది. ఆమె ఏడుస్తూ తనను అక్కడి నుంచి తీసుకువెళ్లమని కుటుంబాన్ని దీనంగా వేడుకున్నది. 'ఇలాంటి చికిత్స కొనసాగితే, వీళ్ళు నన్ను చంపేస్తారు. నేను బతకను. దయచేసి నన్ను కాపాడండి. నా ప్రాణాలకు ప్రమాదం ఉన్నది' అని తన తల్లితో ఆమె అన్నది. నర్సింగ్ సిబ్బంది ఆమెను అడ్డుకోవడానికి, అక్కడే ఉండేలా నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. ఒక దశలో 'నీకు పిచ్చి పట్టిందా అని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్పనను ఆపరేషన్ థియేటర్‌లోకి లాక్కెళ్లారు.అయితే ప్రసవం తర్వాత తల్లీ, బిడ్డ మరణించడంతో ఆ ప్రభుత్వ ఆసుపత్రిలోని చికిత్స, వైద్యుల నిర్లక్ష్యంపై ఆమె కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. ఉద్రిక్తత కొనసాగింది.

# నేపాల్‌లో కొట్టుకొచ్చిన బ్యాంకు లాకర్ నగదు

## ఎత్తుకెళ్లిన స్థానికులు రూ58 లక్షలు స్వాధీనం



**నేపాల్ :** నేపాల్ లో ఆకస్మిక వరదల కారణంగా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా వందలాది మంది గల్లంతయ్యారు. ఇలాంటి సమయంలో మానవత్వంతో, బాధ్యతతో వ్యవహరించాల్సిన నేపాల్ ప్రజలు కొందరు తమ స్వార్థాన్ని బయటపెడుతు న్నారు. తాజాగా ఒక నిర్లక్ష్యపు ఘటన వెలుగు చూసింది. నేపాల్‌లో ఒక బ్యాంకుకు చెందిన లాకర్ కొట్టుకురాగా.. అందులోంచి భారీగా నగదును స్తానికులు దోచుకున్నారు.అయితే, వారి నుంచి తర్వాత పోలీసులు ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన నేపాల్‌లోని దాడింగ్ జిల్లా, గల్చి రూరల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం.. రుసు వాలో వరద సంభవించిన సంగతి తెలిసిందే. ఈ వరదల్లో ఒక బ్యాంకుకు సంబంధించిన లాకర్ కూడా కొట్టుకుపోయింది. ఈ లాకర్ త్రిశూలి నది వద్దకు చేరింది. దీంతో స్థానికులు ఈ లాకర్ బయటకు తీశారు. అందులోని 92,68,505 నేపాలీ రూపాయలు (రూ.58 లక్షల భారత కరెన్సీ)ని స్థానికులు దోచుకున్నారు. ఈ ఘటన బయటకు రావడంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ లాకర్ నుంచి నగదు కొట్టేసిన 29 మంది నిందితుల్ని అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఈ ఘటనలో ఎవరైనా ఉన్నారా.. ఇంకా నగదు మిగిలి ఉందా అనే ఘటనలపై విచారణ జరుపుతున్నారు. ఇప్పటివరకు నేపాల్ వరదల్లో 600 మందికిపైగా మరణించగా, 2,500 మంది గల్లంతయ్యారు. వీరిలో 537 మంది వరకు విదేశీయులున్నారు. ఇందులో 320 మంది భారతీయులు.

# వెనక్కు తగ్గిన నేపాల్ సహాయక చర్యల్లో

## పాల్గొనేందుకు విదేశాలకు అనుమతి



**నేపాల్ :**విదేశీ రెస్క్యూ బృందాలు తమ దేశం వచ్చి సహాయం చేయడానికి నేపాల్ అంగీకరించని సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఈ విషయంతో నేపాల్ తన నిర్ణయం మార్చుకుంది. విదేశీ సహాయక బృందాలను అంగీకరించాలని నిర్ణయించింది. అయితే, పరిమితంగా మాత్రమే విదేశీయుల్ని అనుమతిస్తామని నేపాల్ పేర్కొంది. బుధవారం నేపాల్‌లో భారీ వరద సంభవించడంతో 600 మంది వరకు మరణించగా, మరో 1,500 మంది వరకు గల్లంతయ్యారు.వారిని గుర్తించేందుకు నేపాల్ రెస్క్యూ బృందాలు ప్రయత్నిస్తున్నాయి. అయినప్పటికీ, ఇంకా చాలా మంది ఆచూకీ దొరకలేదు. ఇదే సమయంలో తమ బృందాల్ని సహాయక చర్యల కోసం పంపిస్తామని ఇండియాతోపాటు అమెరికా వంటి దేశాలు చెప్పాయి. అయితే, తమకు ఏ దేశ సహాయం అవసరం లేదని, తమ దేశంలోని రెస్క్యూ బృందాలే ఈ చర్యలు చేపట్టగలవని నేపాల్ తెలిపింది. గాలింపు, సహాయక చర్యల కోసం విదేశాల సాయాన్ని తిరస్కరించింది. అయితే, తమ దేశానికి ఆర్థిక సాయం అందించవచ్చని మాత్రం కోరింది. అది కూడా దేశంలోని సహాయనిధికి అందించాలని సూచించింది.
కానీ, నేపాల్ తమ సాయాన్ని తిరస్కరించడంపై విదేశాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఇదే సమయంలో అక్కడ సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. అనుకున్నట్లుగా సహాయక చర్యలు కొనసాగడం లేదు. అక్కడి సిబ్బంది శక్తికి మించిన భారంగా మారింది. పరిస్థితి ఊహించినదానికంటే భిన్నంగా ఉంది. ఘటన జరిగి మూడు రోజులవుతున్నా గల్లంతైన వారిని గుర్తించడంలో నేపాల్ విఫలమైంది. అటు విదేశాల నుంచి సాయం కోసం ఒత్తిళ్లు.. ఇటు సహాయక చర్యలు సరిగ్గా కొనసాగకపోవడంతో నేపాల్ కాస్త వెనక్కు తగ్గింది.రెస్క్యూ చర్యల కోసం విదేశాలకు అనుమతించింది. "గాలింపు, సహాయక చర్యల కోసం తమ బృందాలను పంపిం చేందుకు విదేశాల నుంచి భారీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయి. ఇదే సమయంలో కొన్ని దేశాలకు చెందిన పౌరులు కూడా గల్లంతయ్యారు. తమ వారిని గాలించేందుకు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. అందువల్ల కొన్ని ప్రాంతాల్లో అర్హులైన కొందరు నిపుణుల్ని అనుమతిస్తున్నాం" అని నేపాల్ ప్రకటించింది. నేపాల్ ఈ నిర్ణయం తీసుకోవడానికి ఇంకో కారణం ఉంది.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.